# సింహం మరియు ఎలుక

అడవిలో ఒక సింహం నిద్ర పోతుంది.ఒక ఎలుక ,సింహం పైకి కిందికి ఉరుకుతూ దాని నిద్రను పాడుచేసింది. వెంటనే సింహం చాలా కోపంతో నిద్ర లేచింది.

ఆ సింహం, ఎలుకను పట్టుకొని తినాలని అనుకున్నది.ఎలుక చాలా దీనంగా తనను ఏం చేయవద్దు అని వేడుకున్నది. "నన్ను వదిలి వేస్తే ఏదో ఒక రోజు నీకు పెద్ద సహాయం తప్పకుండా చేస్తాను" అని అన్నది. సింహం ఎలుక చూపే విశ్వాసంనకు నవ్వి దానిని వదిలివేసింది.

ఒక రోజు వేటగాళ్ళు పన్నిన వలలో సింహం చిక్కుకున్నది.సింహం వల నుండి బయటకు రావడానికి ఎంతో ప్రయత్నం చేసింది.కానీ బయట పడలేదు.

అప్పుడు అటుగా వెళ్తున్న ఎలుక, వలలో ఉన్న సింహంను చూసి,వచ్చి వెంటనే ఆ వలను తన పండ్లతో కొరికివేసింది.సింహం వల నుండి బయటకు వచ్చింది. ఎలుక, సింహం అడవిలోకి పరుగెత్తాయి.

## కథలోని నీతి:-

మనం చేసే చిన్న సహాయం కూడా, ఆపదలో ఉన్నపుడు పెద్ద లాభం కలిగిస్తుంది.

LIVEWORKSHEETS